జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం సెప్టెంబర్ 5 2025 www.prajajyothinews.com పేజీలు :10

# కాన్పు కోసం వెళ్లి మృతి చెందిన మహిళ



యాచారం, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కాన్పు కోసం వెళ్ళి బిడ్డ జన్మించిన అనంతరం తల్లి మృతి చెందింది. మహిళా మృతితో కుటుంబంలోనూ అటు గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన దార నిర్మల రెండవ కాన్పు కోసం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వెళ్ళింది. బుధవారం వైద్యుల నిర్ధారణ మేరకు నిర్మలకు పెద్దాపరేషన్ చేయాలని సూచించడంతో పెద్ద ఆపరేషన్ చేయగా పాప జన్మించింది. గురువారం ఉదయం ఆస్పత్రిలో నిర్మల బాత్రూం తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు జారి పడిపోయింది. దీంతో ఆమెను

వివరాలు 9లో..




# శ్రీ చైతన్య స్కూల్ ..
# నిర్లక్ష్యానికి నిదర్శనం

- -సెప్టిక్ ట్యాంక్ లో పడ్డ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి
- - ట్యాంక్ పూర్తిగా నిండకపోవడంతో తప్పిన పెనుప్రమాదం
- - ఇంత జరిగినా శ్రీ చైతన్య స్కూల్ పై ఎలాంటి చర్య తీసుకోని విద్యాశాఖ
- - తక్షణమే శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి
- - మహేశ్వరం విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్
- - ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎంఈఓపై పలు అనుమానాలు

మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి) ఎలాంటి భద్రత నియమాలు పాటించని మహేశ్వరం శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాల ని విద్యార్థి తల్లిందండ్రులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల కు రక్షణ లేకుండా పోతుంది కనీస భద్రత నియమాలు సైతం పాటించకుండా వ్యవహరిస్తున్నాయి.శ్రీచైతన్య పాఠశాల సెప్టిక్ ట్యాంక్ లో ఓ విద్యార్థి ప్రమాదవ శాత్తు జారి పడ్డాడు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ లో మంగళవారం మధ్యాహ్నం ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి జారిపడ్డాడు. వెంటనే అప్రమత్తయిన పాఠశాల సిబ్బంది బాలుడిని బయటకు తెలియడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అనంతరం బాలుడివి దుస్తులను శుభ్రం చేసి స్థానిక

వివరాలు 7లో..

# గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో పూజలు
పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి

వివరాలు 2లో..

# ప్రపంచానికి సూర్యుడు వెలుగునిస్తే సమాజానికి ఉపాధ్యాయులు వెలుగునిస్తారు

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

వివరాలు 4లో..






# తెలంగాణ రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలి

- తెలంగాణ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

9లో..

## టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గా గంగిరెడ్డి అది రెడ్డి నియామకం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి)**పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు , టీపీసీసీ లేబర్ సెల్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు గా గంగిరెడ్డి అది రెడ్డి నియమించిన సందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్, షకీల్ ఉద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, సోము, విజయ్, హరీష్ పాల్గొన్నాం

## నిమజ్జోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

### 119 డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినిపల్లి 119వ డివిజన్ రాజ రాజేశ్వరి నగర్ రోడ్ నెంబర్ 7లో శ్రీనివాస్,కాలనీ వాసులు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి సందర్శించి ఆ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వినాయక నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారని,అదేవిధంగా నిమజ్జన ఉత్సవాలను కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు .ముఖ్యంగా నిమజ్జన సమయంలో అధికారుల సూచనలు మేరకే రథయాత్రలు సాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.నిమజ్జనానికి వెళ్లే సమయంలో రోడ్డు వెంట విద్యుత్ తీగలను నిత్యం గమనించాలని వాలాంటీర్ లను ఏర్పాటు చేసుకొని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని,అదేవిధంగా చెరువుల వద్ద నిమజ్జనం చేసే సమయంలో అధికారులు సూచించిన జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించి క్షేమంగా తిరిగి ఇండ్లకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు హర్జిత్ సింగ్,సందీప్ సింగ్,శిరీష్,లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వైట్ఓక్ క్యాపిటల్ 3 సంవత్సరాల వార్షికోత్సవ నిర్వహణ

WHITE OAK
CAPITAL MANAGEMENT

**సోమాజిగూడ,సెప్టెంబర్4(ప్రజాజ్యోతి)** : వైట్ఓక్ క్యాపిటల్ యొక్క ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ 6,423 ప్రత్యేకమైన ఏఆర్ఎన్ ల విభిన్న పంపిణీ స్థావరం నుండి పెట్టుబడులను పొందిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఫండ్ హౌస్ యొక్క బలమైన పాన్ ఇండియా ఆకర్షణను ప్రతిబింబిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల కాలంలో, ఫండ్ హౌస్ – వైట్ఓక్ క్యాపిటల్ ఏఎంసి ఈక్విటీ, హైబ్రిడ్, బహుళ ఆస్తి మరియు రుణ వర్గాలలో 19 విభిన్న పథకాలను అందించడానికి విస్తరించిందన్నారు. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్తో పాటు, మిడ్ క్యాప్ ఫండ్, ఈ ఎల్ ఎస్ ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ మరియు లార్జ్ క్యాప్ ఫండ్తో సహా మరో మూడు ఈక్విటీ ఫండ్లు కూడా 2025లో మూడు సంవత్సరాలు పూర్తి చేయనున్నాయి. 2022లో ప్రారంభించినప్పటి నుండి, ఈ ఫండ్లు ఆస్తులు మరియు పెట్టుబడిదారుల ఆసక్తిలో స్థిరమైన వృద్ధిని చూశాయన్నారు. మరియు ఆటో రంగం ఈవి, ఫార్మా (వెల్నెస్), ఏఐ, ట్రెండింగ్ ఐపిఓ విభాగాలు కన్స్యూమర్ మరియు కన్స్యూమర్ టెక్ మరియు సెమీ కండక్టర్లు వంటి అనేక రంగాలను కవర్ చేస్తారన్నారు. మ్యూచువల్ ఫండ్ హౌస్గా మా ప్రయాణం ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ యొక్క వృద్ధి మరియు స్థితిస్థాపకతలో ప్రతిబింబిస్తుందన్నారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో పూజలు**
**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన గణనాధులకు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో విఘ్నాన తొలగించి అందరికీ ఐశ్వర్యం ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వాడవాడల వెలసిన గణేష్ మండపాలలో భక్తులతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నీ మండపాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. ఈ సంవత్సరం వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, హరీష్ గౌడ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం

**- ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ వాడకంపై అవగాహన**
**- తేనెటీగల పెంపకం, డ్రై ఫ్లవర్ టెక్నాలజీ గురించి మహిళా రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** ఉద్యాన కళాశాల రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం మరియు ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారు సంయుక్తంగా 40 మంది మహిళా రైతులకు గురువారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండవ రోజు సేంద్రియ వ్యవసాయం, వివిధ వ్యవసాయ మరియు ఉద్యాన పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణల పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ వివిధ రకముల వ్యవసాయ ఉద్యాన రంగ సబ్సిడీ స్కీముల వివరములు తెలియజేసి వాటిని వినియోగించుకుని వ్యవసాయ ఉద్యాన పంటల సాగులో ముందడుగు వేయవలెనని సూచించారు .పూల సాగుపై అవగాహన కల్పించి క్షేత్ర సందర్శనలో వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. మహిళా రైతులకు డ్రై ఫ్లవర్ టెక్నాలజీ వివరించి దానిద్వారా మరింత లబ్ధి చెందాలని సూచించడం జరిగింది. ఉద్యాన పంటలలో తేనెటీగల ప్రాముఖ్యత మరియు తేనెటీగల పెంపకం గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రీతం గౌడ్, డాక్టర్ సతీష్, డాక్టర్ కిరణ్ బాబు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ అనితకుమారి పాల్గొనడం జరిగింది మరియు ఉద్యాన అధికారి ఐశ్వర్య ప్రభుత్వపరంగా అమలవుతున్న వివిధ స్కీం ల గురించి మహిళా రైతులకు వివరించారు.

# చిరు వ్యాపారులు అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలి

**రంగారెడ్డి జిల్లా అదరపు కలెక్టర్ కానూరి శ్రీనివాస్**
**బండ్లగూడ జాగీర్ లో మహిళా సంఘాల స్వయం ఉత్పత్తుల ప్రదర్శన, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం పాల్గొని స్టాల్స్ పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ కానూరు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** వ్యాపారులు అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని రంగారెడ్డి జిల్లా అదరపు కలెక్టర్ కానూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటుచేసిన స్వయం ఉత్పత్తుల ప్రదర్శన మరియు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి హాజరై రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కానూరి శ్రీనివాస్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వీదివిక్రేయదారుల యొక్క చిరు వ్యాపారులు అభివృద్ధి పరుచుకొనే దిశగా ముందడుగు వేయాలన్నారు. ఆర్థిక పరిపుష్టి మరియు వారి కుంటుంబ పోషణ మెరుగుపర్చుకోవలని పేర్కొన్నారు. వారికి కావాల్సిన ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వార, బ్యాంకుల ద్వారా అందించే విదంగా వీది విక్రేయ దారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. మహిళ సంఘాల సభ్యులు స్వయ ఉత్పత్తులు, వివిధ తినుబండారాల ప్రదర్శనను పరిశీలించి, ఆరోగ్యమైన ఆర్గానిక్ ఫుడ్ తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్ఓ శివకుమార్, పట్టణ ప్రణాళిక అధికారి రాకేష్,టిఎమ్సీ శ్రీలత, మునిసిపల్ అధికారులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరిపై విఘ్నాలు తొలగిపోవాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ ఎర్రగుంట తండాలో వినన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేసిన కాంగ్రెస్ నాయకుడు నీరటి రాజు, సిఐ నరేందర్ రెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరిపై విఘ్నాలు తొలగిపోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్ అన్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అల్లీకోల్ తాండ మాజీ ఉప సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం అల్లికొల్ తాండ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఎర్రగుంట తండాలో నిర్వహించిన వినాయక మండపంలో ప్రతిష్టించిన గణనాధునికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీరటీ రాజు ముదిరాజ్, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూమన పండుగల్లో పిల్లలు పెద్దలు యువత అందరూ సంతోషంగా జరుపుకునే పండుగ వినాయక చవితి పండగ అన్నారు. ప్రతి ఒక్కరు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజు నాయక్, సత్యానందం,రవి నాయక్, రాంబాబు, నరేష్, భాస్కర్, రవీందర్, రాములు, నరసింహ, గ్రామ యువకులు, వినాయక మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# వంద రోజుల ప్రణాళిక మార్పు అభివృద్ధికి మలుపు

**- బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**
**1వ డివిజన్ శివసాయి నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** 100 రోజుల ప్రణాళిక మార్పు అభివృద్ధికి మలుపు అవుతుందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 2వ డివిజన్ శివ సాయి నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిస్నీ ఛానల్ ఇండియా ప్రసిద్ధ కార్టూన్ పాత్ర డోరేమోన్ పుట్టినరోజు

**- ఛానెల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేకంగా వారం రోజుల వేడుకలు**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 3న, భారతదేశంలోని డిస్నీ ఛానెల్ ఛానెల్ యొక్క అత్యంత ఆరాధించబడే పాత్రలలో ఒకటైన డోరేమోన్ పుట్టినరోజు జరగనున్నందున, అభిమానులు సెప్టెంబర్ 1 నుండి ప్రారంభమయ్యే వారం రోజుల ప్రత్యేక వేడుకలను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రోగ్రామింగ్, ఇంటరాక్టివ్ డిజిటల్ కార్యకలాపాలు,అభిమాన–కేంద్రీకృత ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమవుతాయి, ఇవి ఈ పుట్టినరోజును నిజంగా మరపురానిదిగా చేస్తాయి.డోరేమోన్ డిస్నీ ఛానెల్‌లో అత్యుత్తమమైన ఆరోగ్యకరమైన కథలు సినిమాల ద్వారా లక్షలాది అభిమానులను అలరిస్తోంది. సమస్య పరిష్కార స్వభావం, అద్భుతమైన భవిష్యత్ గాడ్జెట్లు,నోబితాతో హృదయపూర్వక బంధం కారణంగా, డోరేమోన్ భారతీయ టెలివిజన్‌లో అత్యంత ప్రియమైన పాత్రలలో ఒకటిగా నిలిచింది.సెప్టెంబర్ 1 నుండి, అభిమానులు ప్రతి సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 వరకు ప్రసారమయ్యే ప్రత్యేక చిత్రాలతో డోరెమోన్ డోరేమోన్ మాయాజాలంలో మునిగిపోతారు.వారమంతా,డిస్నీ ఛానెల్ డోరేమోన్ ప్రత్యేక లుక్ ఫీల్లో మారిపో తుంది, స్క్రీన్ ప్రతి క్షణాన్ని పెద్ద పండుగలో భాగంగా మార్చి చూపిస్తుంది .అభిమానులు డోరేమోన్‌కి తమ ఆశీస్సులు, సందేశాలు పంపి సర్‌ప్రైజ్ చేయడానికి అవకాశం కూడా ఉంటుంది,పండుగ సమయంలో ఛానెల్‌లో కానిపించే అవకాశాన్ని పొందవచ్చు.డోరేమాన్ యొక్క అత్యంత




హృదయపూర్వక,వినోదాత్మక క్షణాలను జరుపుకునే ఇన్ఫ్లుయెన్సర్ నేతృత్వంలోని యాక్టివేషన్లు,ప్రత్యేకంగా రూపొందించిన వీడియో సంకలనాలతో డిస్నీ ఇండియా యొక్క సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఈ ఉత్సాహం విస్తరించింది.ఈ సంవత్సరం,వేడుకలు సంతోషకరమైన,రుచికరమైన మలుపులతో తెర వెలుపల అడుగుపెడతాయి.ది టీల్ బేకింగ్ కంపెనీ సహకారంతోఆరోగ్యకరమైన, పిల్లల కోసం స్నేహపూర్వకమైన విందులకు ప్రియమైన బేకరీ అభిమానులు డోరేమోన్ ఇష్టమైన చిరుతిండి,డోరా కేక్‌లను ఆస్వాదించగలరు, ఇవి అన్ని ఆరోగ్యకరమైన పదార్థాలతో తయారుచేయబడ్డాయి. అదృష్టవంతులైన అభిమానులకు విశేష బహుమతులు అందించబడతాయి,

# విద్యాసంస్థలకు పునాది ఉపాధ్యాయులు



**మేడ్చల్, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** విద్యాసంస్థలకు ఉపాధ్యాయులు మూల స్తంభమని, అధ్యాపకుల కృషివల్లే విద్యా సంస్థలు పురోగతి చెందుతాయని సీఎం ఆర్ కళాశాలల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ముందస్తుగా సీఎంఆర్ కళాశాలల ఆవరణలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సెమినార్ హాల్లో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉత్తమ మెంటర్ ను ఎంపిక చేసి వారికి అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చామకూర అభినవ్ రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**
**- బృందావన్ కాలనీ, బాబుల్ రెడ్డి నగర్, మైలార్దేవుపల్లి విలేజ్ లో గణనాధులకు పూజలు చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మైలార్దేవుపల్లి డివిజన్ బృందావన్ కాలనీ, బాబు రెడ్డి నగర్, మైలార్దేవుపల్లి విలేజ్ లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా గురువారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేశారు. ప్రజలందరూ అధికారులను అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో ఆనందంగా పండుగను జరుపుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, నాయకులు బాలరాజు, రావుల భాస్కర్, సుభాష్ బిరాదర్, నవారు మురళీధర్ రెడ్డి, సత్యం యాదవ్, ఉడుత లక్ష్మీ, నాగమణి, శ్రీకాంత్ రెడ్డి, చేనప్ప, సదానంద, సంజయ్, మల్లికార్జున్, శివ, నారాయణ, విశాల్, వినయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్ కేసర్ కారజ యూత్ అన్నదానం



**ఘట్ కేసర్,సెప్టెంబర్ 4** గణపతి నవరాత్రి ఉత్సవాలను పునస్కరించుకొని ఘట్ కేసర్ ఖరాజా యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్బంగా యూత్ అధ్యక్షులు సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ 2014 నుండి ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా అన్నదానం నిర్వహించడం జరుగుతుందని,సూరత్, గంగా, గుజరాత్ నుండి నిమజ్జనం రోజు 25మంది మహిళలతో బోనాలు,20మంది డప్పులు, వంద మంది కళాకారులతో నిమజ్జనం నిర్వహి స్తామన్నారు,

## బిజేఎంఎస్ జాతీయ కార్యదర్శిగా వేలూరి సంతోష్ నియామకం



**మేడ్చల్, సెప్టెంబర్ 4 ( ప్రజజ్యోతి)** భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ మేడ్చల్ నివాసి వేలూరి సంతోష్ ను నియమిస్తూ బిజేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు శాంత్ ప్రకాష్ జటావ్ గురువారం ప్రకటించారు. బిజేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు శాంత్ ప్రకాష్ జటావ్ వేలూరి సంతోష్ ను జాతీయ కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని విడుదల చేశారు. జాతీయస్థాయిలో కార్మికులు, వారి కుటుంబాలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలని తనకు జాతీయ అధ్యక్షుడు సూచించినట్లు వేలూరి సంతోష్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి అవకాశాన్ని ఇచ్చిన భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం

### -తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి)** అన్నదానం మహా పుణ్యకారం అని, విగ్నేశ్వరుని వద్ద అన్న ప్రసాదం స్వీకరించిన వారికి ఆయన ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ అన్నారు. గురువారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేష్ యాదవ్ మాట్లాడుతూ... ..భగవంతుని ఆశీస్సులతోనే మనం నిత్యం చేసే కార్యక్రమాలు జరుగుతున్నా యని, వినాయకుని అనుగ్రహంతోనే మనం అందరం ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

## అనాజ్ పూర్ ఆడపడుచులకు అండగా చిలుకా మధుసూదన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)** జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన గడ్డకు ఉడతా భక్తిగా ఏది చేసినా అది గొప్ప ఫలితాన్ని అందిస్తుంది అనేందుకు ఉదాహరణగా నిలిచారు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.ఎంత ఎదిగిన ఒదిగి ఉంటూ తాను అనాజ్ పూర్ గ్రామం బిడ్డ నేనని, ఆడపడుచులందరికీ సోదరుడనేనని రుజువు చేస్తూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తన స్వగ్రామం అయిన అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అనాజ్ పూర్ గ్రామంలోని మహిళలకు చీరలను కానుకగా అందజేశాడు. ఈ సందర్భంగా మహిళలు చిలుక మధుసూదన్ రెడ్డిని ఆశీర్వదిస్తూ ఉన్న ఊరికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చేలా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దీవించారు.

# ప్రపంచానికి సూర్యుడు వెలుగునిస్తే సమాజానికి ఉపాధ్యాయులు వెలుగునిస్తారు




### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** ప్రపంచానికి వెలుగునిస్తున్నది సూర్యుడు అయితే ఈ సమాజానికి వెలుగునిస్తున్నది మనకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులేనని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.టీచర్స్ డే పురస్కరించుకొని శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి కర్తవ్యాన్ని నెరవేరుస్తున్న ఉత్తమ గురువులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే గురువారం సన్మానించి,పదవీ విరమణ చేసిన పలువురు గురువులకు లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డులను ప్రధానం చేశారు.ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతు టీచర్స్ డే సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులందరిని ఒకేచోట సన్మానించడానికి తాను అతిధిగా హాజరుకావడం ఎంతో సంతోషం,ఆనందాన్ని కలిగించిందని ఈరోజు తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా గుర్తుపెట్టుకుంటానని ఆయన అన్నారు.మన దేశ మొదటి ఉప రాష్ట్రపతి,2వ రాష్ట్రపతి ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని టీచర్స్ డే గా జరుపుకోవడం గురువులకు ఈ దేశం ఇచ్చే గౌరవం,విలువకు తార్కాణం అని పేర్కొన్నారు.గురువులు లేనిదే విద్య లేదని,ప్రపంచంలో అన్ని రంగాలలో ఉన్న మేధావులను తీర్చిదిద్దేది కేవలం గురువులు మాత్రమేనని అన్నారు.నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి రాష్ట్రపతి వరకు ఈ దేశంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక గురువుకి శిష్యులే అని,ఈ సమాజానికి భావి భారత పౌరులను అందించే ఘనత ఒక్క ఉపాధ్యాయులకే సొంతం అని అన్నారు.విద్యతోపాటు జీవిత పాఠాలు నేర్పేది కూడా మన గురువులేనని,ప్రపంచంలో ఎవరు దొంగలించలేనిది విద్య మాత్రమే అని,అలాంటి విద్యను మనకు అందించే గురువులను సన్మానించు ోవడం,గౌరవించడం మనందరి కర్తవ్యంగా,బాద్యతాయుగంగా భావించాలని అన్నారు.ప్రతి మనిషి జీవితంలో ఎదో ఒక ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే గురువుల వద్ద విద్యతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకోవాలని,నేటి సమాజంలో కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడాలంటే చాలా కష్టంగా ఉంటుందని,అందుకే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బస్తీలలో పర్యటించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా విద్యకు ఉన్న ఔన్నత్యాన్ని వివరించాలని విజ్ఞప్తి చేసారు.నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందుకోవాలని,అందుకు గురువుల మార్గదర్శకత్వం చాలా అవసరం అని,తాను కూడా బస్తీల ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయికి వచ్చిన వాడినే అని తెలిపారు.విద్యతో పాటు క్రమశిక్షణ కూడా కలిగి వ్యాపారవేత్తగా,రాజకీయవేత్తగా పేరు తెచ్చుకుని ఈరోజు ఇలా మీ ముందు ఉన్నానంటే,కేవలం వ్యాపారవేత్తగానే ఉంటే సమాజ సేవ చేయడం కష్టం అని ఎమ్మెల్యే అయితే విస్తృతంగా ప్రజాసేవ చేయవచ్చని రాజకీయాల్లోకి వచ్చి విజయం సాధించానని అన్నారు.తాను ఈ స్థాయికి రావడానికి కఠోరశ్రవ ం,గురువుల మార్గదర్శకత్వం తనకు ఉపయోగపడిందని పేర్కొన్నారు.తాను బస్తీ నుండి వచ్చాను కాబట్టే తనను చూసి బస్తీల పిల్లలు మరింత మంది అభివృద్ధిలోకి వస్తారని ఆశించి నేటికీ అదే బస్తీలలో నివసిస్తున్నానని తెలిపారు.నియోజకవర్గంలో మొదట 9బస్తీలను మోడల్ గా ఎంపిక చేసి బస్తీలలోని పిల్లలకు,తల్లిదండ్రులకు చదువుకోవడం పల్ల కలిగే లాభాలను వివరించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని, బస్తీలలోని పిల్లలకు స్పోర్ట్స్,స్పోకెన్ ఇంగ్లీష్,ఎస్ఎ రైటింగ్,యోగా లలో తర్ఫీదు ఇస్తే మరింతమంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తారని ఆకాంక్షించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన నిర్మల టీచర్ ను సన్మానించడం తన జీవితంలో ఎంతో ముఖ్యమైన ఘట్టం అని ఆమెను సన్మానించి స్టేజిపైనే బావోద్వేగానికి గురి అయి కన్నీటి పర్యంతమయ్యారు.ఈ వేడుకలలో డిప్యూటీ డిఇఓ బాలు నాయక్,డిప్యూటీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ మదన్మోహన్ రెడ్డి,వీరలక్ష్మి,టీచర్స్ యూనియన్ నాయకులు రామ సుబ్బారావు,విశ్రాంత ఉపాధ్యాయులు బిక్షపతి రెడ్డి,నర్సింగరావు,నాయకులు చిర్ర సంతోష్ యాదవ్,శాంసన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీవోలో ఇతర నేతలను వెనక్కు నెట్టిన మోదీ: చైనా సోషల్ మీడియా మీమ్‌లు వీడియోలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** వ్యాసకర్త సనా హాష్మి షాంఘై సహకార సంస్థ సదస్సు, సర్వత్రా చర్చనీయంగా మారిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనలు ముగిశాయి. భౌగోళిక రాజకీయాలూ ద్వైపాక్షిక అవకాశాలపై ఎప్పుడూ ఉండే విశ్లేషణలు కాసేపు పక్కనపెడితే.. హావభావాలు,నాయకులు కనిపించిన తీరు, మాటల మధ్యలో వారి సైగలు చేస్తూ చేతులూపిన విధమూ చైనా సోషల్ మీడియా యూజర్లను బాగా ఆకట్టుకున్నట్టు కనిపిస్తోంది. ఇక మీమ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పడానికేముంది! ఈ పర్యటన సుహృద్భావాన్ని చాటేలా కొన్ని వ్యాఖ్యానాలు వచ్చినా, అవీ ఉల్లాసంగా సరదా సరదాగానే సాగాయి. అయితే,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా పెద్ద సంఖ్యలో జోకులు పేలడమే ఆశ్చర్యం కలిగించే విషయం.షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సు దౌత్యపరమైన కార్యక్రమమే అయితే, నిస్సందేహంగా మోదీ అందులో ప్రధాన సూత్రధారి. ఆన్లైన్‌లో ఆయనకు లభించిన ఆదరణే దీనికి నిదర్శనం.దూరంగా ఉన్న బంధువే అయినా, పక్కనే ఉన్న పొరుగువారంతటి మంచివాడు కాదు అంటూ రెన్మిన్ విశ్వవిద్యాలయంలోని చోంగ్యాంగ్ ఆర్థిక అధ్యయనాల సంస్థ పరిశోధకుడు లియు యింగ్ వ్యాఖ్యానించారు. ఎర్రతివాచీతో మోదీకి లభించిన ఘనస్వాగతంపై పెద్ద చర్చలే జరిగాయి. బైదులో ఓ వ్యక్తి కామెంట్ చూడండి మోదీ చైనా పర్యటనలో అత్యంత ఉద్వేగభరితమైన ఘట్టం అత్యంత గౌరవాదరాలతో ఆయనను స్వాగతించిన తీరు. వచ్చిన వెంటనే అట్టహాసంగా ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఎర్ర తివాచీ పొడవుగా పరచుకుంది. దళాలు దృఢంగా,నిబ్బరంగా నిలిచి ఉన్నాయి. నృత్య ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది.మోదీ–పుతిన్ చేతులు పట్టుకోవడం, కారు ప్రయాణం మోదీ ప్రతీ చర్యను చైనా ఇంటర్నెట్ యూజర్లు నిశితంగా గమనించారు. “వాళ్లిద్దరూ వేదికపైకి కలిసే వచ్చారు.కాన్ఫరెన్స్ హాల్‌లోనూ ఒకరిని విడిచి మరొకరు లేరు అంటూ ఓ యూజర్ రాసుకొచ్చారు.మోదీ–పుతిన్ నడుమ ఈ మైత్రిని చూసి ట్రంప్ ఎలా ఫీలవుతారో?!అంటూ వీబోలో చాలా మంది ఆశ్చర్యం వ్యక్తపరిచారు.గ్లోబల్ టైమ్స్ మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ హు జిజిన్ కూడా దీనిపై స్పందించారు.ఈ మైత్రీ ప్రదర్శన ట్రంప్‌కు చిరాకు తెప్పిస్తుండొచ్చు. మీమ్స్ కోసం మంచి సరుకు దొరికిందంటూ ఆయన వ్యాఖ్యానించారు.ఇంకొందరు సైగలనూ సంజ్ఞలనూ డీకోడ్ చేయడానికి ప్రయత్నించారు. “మోదీ తన అధికారిక కారును వదిలి పుతిన్‌తో కలిసి రష్యా సాయుధ ఆరస్ సెడాన్ కారులో ప్రయాణించారు.మరో యూజర్ ఇలా చమత్కరించారు.రష్యా–భారత్ సంబంధాల్లో ఇదో మైలురాయి. షాంఘై సహకార సంస్థలో బహుపాక్షిక చర్చలపై కొత్త వెలుగులు నింపింది.హావభావాల పరిశీలన సోషల్ మీడియా యూజర్లు చేతులు పట్టుకునే జోకుల వద్దే ఆగిపోలేదు. ఆన్లైన్‌లో చర్చలకు బాడీ లాంగ్వేజీ మరో కేంద్ర బిందువుగా మారింది.చైనా పర్యటన సందర్భంగా మోదీ చిరునవ్వులు చిందిస్తూ ఉన్న చిత్రాలు, ఉల్లాసంగా ఉత్తేజంతో స్నేహభావంతో ఆయన కనిపించిన తీరునూ చూపిస్తూ టిక్‌టాక్ చైనా వెర్షన్ అయిన డౌయిన్‌లో అనేక వీడియోలు పోస్టయ్యాయి. పుతిన్‌తో చేతులు కలపడం, ట్రంప్ వీడియోలను క్లిప్పులను అతికిస్తూ.. భారత్, రష్యా మధ్య విడదీయరాని అనుబంధం ఉందనీ, ట్రంప్ చిరాకు పడుతున్నాడని సూచించడంపై చాలా మంది దృష్టి సారించారు.శక్తిమంతుడి’గా మోదీని వర్ణిస్తూ, ఆయన ఆత్మవిశ్వాసంతో నడుస్తున్నట్టూ.. ట్రంప్ సుంకాలపై భారత్ దీటుగా స్పందించినట్టూ సూచించేలా మరికొందరు వీడియోలు రూపొందించారు.కోరా చైనా వెర్షన్ అయిన జిహులో ఓ వ్యక్తి చేసిన పోస్టును చూడండి: “మోదీ, ట్రంప్ ఇద్దరూ గతంలో ఎంత స్నేహంగా ఉండేవారో, ఒకరిపై ఒకరు ఇప్పుడంత కోపంగా ఉన్నారు.బిలిబిలి అనే వీడియో ప్లాట్ఫాంలో ఓ పోస్టులో ఇలా పేర్కొన్నారు.ట్రంప్ ఆకర్షణను మోదీ దొంగిలించారు. తియాంజిన్ పర్యటనతో ఆయనకు చాలా ఆకర్షణ, ఆదరణ లభించాయి. ట్రంప్ కూడా వచ్చి ఉంటే ఆయనకు మంచి ఫాలోయింగ్ వచ్చేది. ఆయన డాన్స్ మూవ్‌మెంట్లు కచ్చితంగా అభిమానులను ఆకట్టుకుంటాయి.అరుదైన సానుకూల వాతావరణం షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సులో మోదీ ఇతర నేతలను వెనక్కు నెట్టారని, భారత్ పాత్ర పెరుగుతోందని చైనాలోని చాలా ఆన్‌లైన్ వ్యాఖ్యాతలు పేర్కొన్నారు. ఎప్పుడూ లేనట్టు చాలా చిత్రాలు మోదీని సానుకూల దృక్పథంతో చిత్రీకరించాయి. ఆయన అమెరికాను ఎదిరిస్తున్నట్లు, చైనాతో సంబంధాలను త్వరగా మెరుగు పరుచుకుంటున్నట్లు,రష్యాకు భరోసా ఇస్తున్నట్లు చూపించాయి. భారత్ గురించి ఈ రకమైన సానుకూల చిత్రణ ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత అరుదైన విషయం. కారణమేంటో సులభంగా చెప్పొచ్చు ప్రస్తుతానికి అమెరికానే పెద్ద ప్రత్యర్థి. భారత్–అమెరికా విభేదాలను పెంచడానికి, భారత్–రష్యా మైత్రిని చాటడానికి చైనా సోషల్ మీడియా ఆసక్తి చూపుతోంది.

# జిల్లా మహాసభకు పెద్ద ఎత్తున జర్నలిస్టు తరలి రావాలి

- అత్యంత వైభవంగా జిల్లా మహాసభలను నిర్వహిద్దాం
- ఈనెల 26న జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి
- ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్
- టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు



**మహేశ్వరం, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి)** ఈనెల 26 న మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున జిల్లా నుండి జర్నలిస్టులను తరలించాలని జిల్లా మహాసభ కమిటీ చైర్మన్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కొత్తూరు గేటు వద్ద మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా,కార్యదర్శి సురేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆహ్వాన కమిటీ చైర్మన్ సురేష్,టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలను మహేశ్వరం నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక జర్నలిస్టు నిరంతరం కృషి చేయాలని దాంతోపాటు కొత్త సభ్యులను యూనియన్ లో చేర్పించుకుంటూ సంఖ్యా బలం పెంచుకుంటూ సంఘం అభివృద్ధితోపాటు జిల్లా మహాసభలను చరిత్రలో నిలిచిపోయే విధంగా ఘనంగా నిర్వహించాలని ఈ మహాసభలకు జిల్లా మంత్రులు ఐఏఎస్ ఆఫీసర్లు వివిధ రంగాల నుండి విఐపి లను ఆహ్వానించడం జరుగుతుంది కావున ఈ మహాసభలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకుంటూ ఘనంగా నిర్వహించడానికి జర్నలిస్టులు అందరూ కృషి చేయాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులు ఐక్యమత్యంగా కలిసి పని చేసుకుంటూ ముందుకు సాగాలని జిల్లా మాసభలు విజయవంతం అయ్యేవరకు ప్రతి వారికి కేటాయించిన పని పూర్తి చేసి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్, కందుకూరు,మహేశ్వరం, సరూర్నగర్ మండలాల నుండి ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి ఎడమ మోహన్ రెడ్డి బహిష్కరణ చేసిన మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి ఈశ్వర్

- పార్టీ పెద్దలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పై ఆగ్రహం



**మహేశ్వరం,సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ నుంచి ఎడమ మోహన్ రెడ్డిని బహిష్కరిస్తూ మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ నిర్ణయం తీసుకున్నారు. లగత కొంతకాలంగా పార్టీ పెద్దలు, ముఖ్యమంత్రి సహా ఇతర మహేశ్వరం నియోజకవర్గ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పార్టీ శ్రేణులను గందరగోళానికి గురిచేస్తున్నారని పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఈ తీసుకున్న తుపాకటించారు. ఈ విషయాన్ని టీపీసీసీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు ఎడమ మోహన్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సోషల్ మీడియాలో పార్టీ నాయకులను విమర్శిస్తూ పోస్టులు పెట్టడంపై మహేశ్వరం నియోజకవర్గం శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఏ నాయకుడిపైనా విమర్శలు చేసినా పరుషపదజాలం వాడినా దూషించినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాకి ఈశ్వర్ సహా కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు ఎడమ మోహన్ రెడ్డిని ఎవరూ ఆహ్వానించ వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండల నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించిన తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు, సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు) విచ్చేసి శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలల,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు,ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి, తాంబూలం) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్ధంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిల్డర్,సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆచార్య మీనా హరిహరన్ గారు మాట్లాడుతూ... ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి అని అన్నారు. అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరవాతి స్థానం గురువుదే అని పేర్కొన్నారు. గురువు తన శిష్యులలో చీకటి అనే అజ్ఞానాన్ని పారద్రోలి,జ్ఞానమనే జ్యోతిని వెలిగించి వారి ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం శ్రమిస్తుంటారు. మనిషి జీవించడానికి గాలి,నీరు, ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో పయనించడానికి,ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడటానికి విద్యయే ప్రధాన కారణం. ఈనాడు సమాజంలో వివిధ రంగాలలో ఉన్న ప్రముఖుల ందరరూ కూడా గురువు అడుగుజాడలలో నడిచిన వారే. కేవలం పాఠ్య పుస్తకాలలోని పాఠాలే కాకుండా క్రమశిక్షణ, మానవతా నైతిక విలువలు పెంపొందించడం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటు పడతాడు గురువు. ప్రతి సంవత్సరం మన దేశంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని జరుపు కుంటాము. సెప్టెంబరు 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. రాధాకృష్ణన్ రాజకీయ వేత్త, తత్వవేత్త, గొప్ప రాజనీతిజ్ఞుడు, రచయిత మరియు విద్యావేత్త అని కొనియాడారు. రాధాకృష్ణన్ ఈ సమాజానికి ఉపన్యాసకుడిగా,ఆచార్యునిగా,ఉప కులపతిగా, ఆక్స్ ఫర్డ్ వంటి ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలలో తత్వశాస్త్ర బోధకునిగా, రష్యాలో భారత రాయబారిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా, యుఎన్ఈఎస్ సి ఓ అధ్యక్షునిగా, యు జి సి చైర్మన్ గా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా విశేషమైన సేవలు అందించారు. ఆయన ను భారతరత్న,బ్రిటిష్ రాయల్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ వంటి అవార్డులు వరించాయి అని తెలిపారు. ఆయన భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టారని ప్రతీతి ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన సెప్టెంబరు 5న భారత ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉంది అని తెలిపారు. నేటి యువ అధ్యాపకులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నూతన విద్యా విధానంలో వస్తున్నటువంటి మార్పులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆకళింపు చేసుకొని,సమాజంలో క్షేత్ర స్థాయిలో వస్తున్న మార్పును నిశితంగా గమనిస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని భావి భారత పౌరులు కాబోయే విద్యార్థిని, విద్యార్థులకు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే సామాజిక బాధ్యత అధ్యాపకులది. భారతీయ సనాతన విధానంలో గురుశిష్య బంధంలోని నైతికతను పరంపరాగతంగా కాపాడుకుంటూ రావాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డిగారు, మండల విద్యాధికారి వెంకటయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు,బసవలింగం, తాజ్ బాబు, వసుంధర,అధ్యాపకులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయ లక్ష్మి, అమ్మయ్య చౌదరి,వాణి సాంబశివరావు, జి.వి రావు, శివరామకృష్ణ, బాలాజి, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్,సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మధుయాష్కీ గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ . 7 గల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ నూతన గృహప్రవేశానికి హాజరైన టిపిసిసి స్టార్ క్యాంపియన్ ఎల్ బి నగర్ ఇన్చార్జ్ మధు యాష్కీ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు వారికి శాలువాతో సత్కరించి ఆహ్వానించినారు గోపాల్ ముదిరాజ్ కుటుంబ సభ్యులకి ప్రత్యేక అభినందనలు తెలియజేసి అనంతరం గణనాథుని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయురాలిని సన్మానిస్తు భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలువురు ఉపాధ్యాయులను సన్మానిస్తు ఎమ్మెల్యే శ్రీగణేష్ కన్నీటి పర్యంతమయ్యారు. ఎమ్మెల్యే కు చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన నిర్మల టీచర్ ను సన్మానించే అవకాశం రావడంతో ఆమెను సన్మానించి భావోద్వేగానికి లోనై స్టేజిపై ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల టీచర్ మాట్లాడుతు ఆయనకు విద్యాభ్యాసం చెప్పిన టీచర్ ఆనాడు గణేష్ అని పిలిచే తాను,ఈరోజు గణేష్ సార్ అని పిలుస్తున్నానని,అంతలా తన విద్యార్థి ఎదిగిపోయాడంటు ఆమే సంతోషం వ్యక్తం చేయడంతో సంతోషంతో ఎమ్మెల్యే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ గణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## బోయినపల్లి చెరువులో ఘనంగా గణనాథుని నిమజ్జనం



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్ సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి)...** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని భవాని నగర్ ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి నిమజ్జనోత్సవం గురువారం అంగరంగ వైభవంగా సాగింది. గణనాథుడిని బోయిన్ పల్లి చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో అదే బస్తికి చెందిన కొండలరావు 65వేల600లకు లడ్డును కైవసం చేసుకోగా,రెండో లడ్డును పవన్ కుమార్ 40వేల రూపాయలకు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు,బస్తివాసుల్లు పాల్గొన్నారు.

## రామంతాపూర్ ఆర్టీసి కాలనీ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు



గణపతి నవరాత్రుల సంధర్భంగా రామంతాపూర్ ఆర్టీసి కాలనీ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు అట్టహసంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హెూమం, గణపతి అభిషేకం, అఖండ హారతి నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు మహిళలు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొమ్మిది రోజుల పాటు వేడుకలను నిర్వాహకులు ధీరజ్, పృథ్వి, అఖిల్, శ్రీకాంత్, ప్రమోద్, శ్రీధర్, అక్షయ్, గోవర్ధన్, నాగార్జున, వరుణ్, వికాస్, దీక్షిత్, గంగా ప్రసాద్, రాహుల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

## 192000 కు గణనాధుని లడ్డు దక్కించుకున్న చింతకింది రవీందర్

### - బౌరంపేట్ బ్రదర్స్ యూత్ గణేష్ కుత్బుల్లాపూర్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి)** నియోజకవర్గం,దుండిగల్ మండలం బౌరంపేట్ గ్రామంలోని బౌరంపేట్ బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని ఎంతో భక్తి శ్రద్ధలతో ఏడు రోజులు పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి ఎనిమిదవ రోజు నిమజ్జనానికి బయలుదేరిన సందర్భంగా లడ్డు వేలం పాటలో లడ్డు ప్రసాదం దక్కించుకున్న చింతకింది రవీందర్ వారు మాట్లాడుతూ ఈసారి 1,92,000 కు లడ్డు దక్కించుకోవడంతో ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు కార్యకర్తలు బోరంపేట ప్రజలు పాల్గొన్నారు.

## మర్రిరాం రెడ్డి కాలనీలో ఘనంగా గణపతి ఉత్సవాలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డు మర్రి రాంరెడ్డి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గురువారం జరిగిన గణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.కాలనీ వాసులు మాల్యాద్రి,కిషన్ రెడ్డి,రాజశేఖర్ ల ఆహ్వానం మేరకు ఈ ఉత్సవాలకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎంపి ఈటెల రాజేందర్,కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద,బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ లు పాల్గొని వినాయకుడికి పూజలు చేసారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సందర్భంగా కాలనీ వాసులు వారందరిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిఎన్ మురారీ,సంపత్ కుమార్,రాజశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి...



**సికింద్రాబాద్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు 6వవార్డు రెడ్డి కంపౌండ్ బస్తీలోని గణేష్ మండపంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో కాలనీ వాసులు మాల్యాద్రి ఆహ్వానం మేరకు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండప నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిఎన్ మురారీ,సంపత్ కుమార్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్

### - డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు నిర్వహించిన

### - మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి)** అందరికీ ఆదర్శనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన గురువారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా భారత్‌లో 1962 వ సంవత్సరం నుంచి ప్రతి ఏటా సెప్టెంబరు 5 వ తేదీన 'ఉపాధ్యాయ దినోత్సవం' పాటిస్తున్నారు. ఉపాధ్యాయుల పట్ల ప్రపత్తులను చాటుకునేందుకు ఇది చక్కటి అవకాశమని, నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపిన మాజీ రాష్ట్రపతి, ఆచార్యులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, ఎదుటివారికి బోధించటం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా నమ్మి, ఆచరించిన వ్యక్తి ఆయన అని అన్నారు. వైస్ ప్రిన్సిపల్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుదీన్ ఫారుఖి మాట్లాడుతూ ఆధునిక విద్యకు ఆద్యుడు అని విద్యాసంస్కరణలను కల్పించడంలో విశిష్టమైన కృషి చేశారని ప్రాథమిక ఉన్నత విద్యకు మరియు మహిళా విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు విద్యారంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జహీదా బేగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యాన విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ సిఓ శ్రీదేవి, డాక్టర్ నరేందర్ రెడ్డి,డాక్టర్ ఉపేంద్ర డాక్టర్ సునీత, రవళిక కుమార్, సుమతి పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య

### రిపోర్టర్ యోహాన్ గుండె పోటు తో హఠాన్మరణం...

### దుఃఖంలో పత్రికా విలేకరులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి)**'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్ పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవి కుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కనీసం సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు

### - పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి శ్రీశ్రీ నగర్లో రూ.20 లక్షలు, ఇందిరానగర్ లోని రూ.55 లక్షల రూపాయల వాటర్ పైప్ లైన్ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ కేటీఆర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్, ఇందిరానగర్ లోని ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నామని.. ఒకప్పుడు ఈ ప్రాంతం విద్యుత్ ,రోడ్లు, మంచినీటి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని కానీ నేడు 90 శాతం మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బందులేకుండా చేసామని... భవిష్యత్తులో కూడా వీరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. త్వరలోనే ఈ మంచినీటి పైప్లైన్ పనులు కూడా పూర్తిచేసి వీరికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్స్ వర్క్స్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమణ.. డీజే, ఆటో సీజ్

### - డీజేతో ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదు

**యాచారం, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** గణనాథుడి నిమజ్జనాల్లో నిబంధనలు అతిక్రమించడంతో పోలీసులు కఠినమైన చర్యలు తీసుకున్నారు. గురువారం యాచారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని మొగుళ్ళవంపులో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి నిమజ్జనం ఈ నెల 3న నిర్వహించారు. రాత్రి 8 గంటలకు నిర్వహించిన నిమజ్జనంలో మితిమీరిన డిజె డిజె సౌండ్స్ తో ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతోపాటు రోడ్డు వెంట వెళ్లే వారి రాకపోకలకు, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. డిజె సౌండ్స్ తో అటు ప్రజలకు ఇటు పోలీసులకు ఆటంకం కలిగించడంతో మండప నిర్వాహకులైన బండ శ్రీనివాస్ రెడ్డి, గౌరారం లింగారెడ్డి, నందీశ్వర్ రెడ్డి, రేసు రాము, పట్టణ చంద్రశేఖర్ రెడ్డి, మూడేళ్ల శ్యాంసుందర్, నాయిని వెంకటరెడ్డి లపై నిబంధనలు అనుసరించి కేసు నమోదు చేశామన్నారు. నిమజ్జనానికి ఉపయోగించిన డిజెను, ఆటోను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు వెల్లడించారు. నిబంధనలు అనుసరించి నిమజ్జనాలు నిర్వహించుకోవాలన్నారు.



# శ్రీ చైతన్య స్కూల్ నిర్లక్ష్యానికి నిదర్శనం

**-సెప్టిక్ ట్యాంక్ లో పడ్డ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి**
**- ట్యాంక్ పూర్తిగా నిండకపోవడంతో తప్పిన పెనుప్రమాదం**
**- ఇంత జరిగినా శ్రీ చైతన్య స్కూల్ పై ఎలాంటి చర్య తీసుకోని విద్యాశాఖ**
**- తక్షణమే శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి**
**- మహేశ్వరం విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్**
**- ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎంఈఓపై పలు అనుమానాలు**








**మహేశ్వరం, సెప్టెంబర్ 02, (ప్రజా జ్యోతి)** ఎలాంటి భద్రత నియమాలు పాటించని మహేశ్వరం శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుంది కనీస భద్రత నియమాలు సైతం పాటించకుండా వ్యవహరిస్తున్నాయి.శ్రీచైతన్య పాఠశాల సెప్టిక్ ట్యాంక్ లో ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ లో మంగళవారం మధ్యాహ్నం ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి జారిపడ్డాడు. వెంటనే అప్రమత్తయిన పాఠశాల సిబ్బంది బాలుడిని బయటకు తెలియడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అనంతరం బాలుడివి దుస్తులను శుభ్రం చేసి స్థానిక ఆసుపత్రికి సిబ్బంది తీసుకెళ్లారు. సెప్టిక్ ట్యాంక్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించన పాఠశాల యాజమాన్యం సరిగ్గా మూతను ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. సెప్టిక్ ట్యాంక్ స్కూల్ పక్కనే గోడకు అనుకొని విద్యార్థులు తిరిగే ప్రదేశంలో ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగింది . సెప్టిక్ ట్యాంక్ పూర్తిగా నిండకపోవడంతో విద్యార్థికి ప్రాణాపాయం తప్పింది. వర్షాకాలంలో సైతం స్కూల్ ప్రాంగణ పరిసరాలు చెరువును తలపించేలా కనిపిస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఆ ప్రదేశంలో స్కూలు బస్సులు సైతం ఇరుక్కున్న సంఘటనలు ఉన్నాయి . ఏది ఏమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇంత మహేశ్వరం ఎంఈఓ శ్రీ చైతన్య స్కూల్ పైలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరొకసారి ఇలాంటి ఘటన జరగకుండా శ్రీ చైతన్య స్కూల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు జరగడం వల్ల విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని విద్యార్థుల రక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వెంటనే శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్ గా సుధారాణి

**- వివరాలు వెల్లడించిన మేడ్చల్ జిల్లా డీఈవో**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్సరంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

# ప్రధాన ఆలయాల్లో ఊరేగింపు రథాలు పంపిణీ



**యాచారం, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** నందివనపర్తి, యాచారంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన ఆలయాల్లో ఊరేగింపు రథాలను పంపిణీ చేశారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి ప్రధాన ఆలయాలకు రథాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని దేవాలయాలకు సేవ చేసే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఇంకా నియోజకవర్గంలోని దేవాలయాలలో ప్రచార రథం అవసరం ఉంటే బిఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అవసరం ఉన్నవారు తనను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా ఉపాధ్యక్షులు నరాల వెంకటేష్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తరలి వెళ్లడం కుట్ర కాదా

**-డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి వినతి పత్రం అందజేసిన**
**- మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్**
**- బీజేవైఎం మండల అధ్యక్షులు వనపల్లి శ్రావణ్**
**- ప్రభుత్వ కార్యాలయలు తరలి వెళ్లడంపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలి**

**మహేశ్వరం, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం హెడ్ క్వార్టర్ లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.మహేశ్వరం ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాన్ని గత 2014 నుండి 2025 వరకు ఒక్కొక్కటిగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు హెడ్ క్వార్టర్ నుంచి కుట్రపూర్వకంగా దూరం చేయడం జరుగుతుందని మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్,బీజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రావణ్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు మెడికల్ కాలేజ్ కి సిగిరిపురం రెవిన్యూలో ఉన్న సర్వేనెంబర్ 84 లో రైతులు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం ఇవ్వడానికి సుముఖంగా ఉన్న ప్రభుత్వం, స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం హెడ్ క్వార్టర్ కి వెన్నుపోటు పొడచడం జరుగుతుందని మహేశ్వరం హెడ్క్వార్టర్ కి రావాల్సిన డీసీపీ ఆఫీస్,ఎసిబి ఆఫీస్, ఆర్ డి ఓ ఆఫీస్ మార్కెట్ యార్డ్ గత రెండు నెలల క్రితం ఇక్కడ సదుపాయాలు సరిగా లేవని చెప్పి వారి సొంత హెచ్ఆర్ పెరుగుదల కోసం ప్రభుత్వ ఉద్యోగి ఇక్కడ ఉన్నటువంటి ఐ సి డి ఎస్ ఆఫీస్ మంఖల్ తరలించడం జరిగింది అదేవిధంగా ఎస్ఆర్ఓ ఆఫీస్ కూడా ఇక్కడి నుంచి మంఖల్ తరలిస్తారని చెప్పి పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం ప్రస్తుతం చూస్తే మహేశ్వరం హెడ్ క్వార్టర్ లో ఉన్న రేషన్ నిలువ చేసేటటువంటి గోదామును కూడా తరలించాలని చెప్పి అధికారులు చూడడం విడ్డూరం కావున స్థానిక శాసన సభ్యురాలు వెంటనే స్పందించాలి లేని యెడల తమరు రాజీనామా చేయాలని చెప్పి భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించాలి లేనియెడల గ్రామాలలో తిరగనివ్వమని చెప్పి హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్ మాజీ సర్పంచ్ సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రావణ్, రాష్ట్ర నాయకులు పంతు నాయక్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు ఫరీద్, బూత్ అధ్యక్షులు సాయినాథ్, మాజీ వార్డ్ సభ్యులు కాకి పరమేష్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు టెంగిరికారి నాగేష్, రుద్ర నాగరాజు, బిజెపి నాయకులు చిన్నం జంగయ్య, బొమ్మను జంగయ్య, రవీందర్ రెడ్డి, హరిలాల్ భాస్కర్, సందుల గణేష్, శేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలి

**-ఎన్.జి.రంగా యూనివర్సిటీ మాజీ డీన్ విజయ ఖాదర్**
**-మదీన డిగ్రీ కలేజీలో పోషకాహారంపై 6వ జాతీయ సదస్సు**




**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** నేటి ఉరుకుల పరుగుల జీవనశైలిలో పోషకాహారంపై ప్రతి ఒక్కరికీ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ డీన్ విజయ ఖాదర్ పేర్కొన్నారు. పోషకాహార శాస్త్రంలో తాజా పరిణామాలు, మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సు కోసం న్యూట్రిజెనియా (పోషకాహారం) పై 6వ జాతీయ సదస్సును గురువారం హిమాయత్ నగర్ లోని మదీనా డిగ్రీ, పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్లో నిర్వహించారు. కాలేజీ పోషకాహార విభాగం డైరెక్టర్ కె.ఎం.మిన్హాజుద్దీన్, నిదా సుల్తాన్, ప్రిన్సిపాల్ అఫ్రోజ్ అస్ఫియా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విజయ ఖాదర్ హాజరై మాట్లాడుతూ పోషకాహార లోపం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. గౌరవ అతిథి డాక్టర్ యూనిస్ మున్ని మాట్లాడుతూ ఆరోగ్యం కోసం సమతుల అహారం తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. వివిధ సంస్థల నుంచి అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు హాజరై పేపర్ ప్రెజెంటేషన్లు, చర్చలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సాంప్రదాయ. అధునిక విధానాల ఏకీకరణ ప్రాముఖ్యతను తెలిపింది.

## నష్టపరిహారం 2వందల కోట్లు కేటాయించి ఆదుకోవాలి...

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజుల సురేందర్.**




**సికింద్రాబాద్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ బోయినపల్లిలో ఎల్లారెడ్డి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ ను కంటోన్మెంట్ నియోజక వర్గంలోని భావన కాలనీలోని ఆయన నివాసంలో స్థానిక పోలీసులు గురువారం గృహనిర్బంధం చేసారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటారనే ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతిపక్షం నాయకులు అరెస్టు చేయడం సమంజసం కాదని ఆయన విమర్శించారు.వరదల్లో నష్టపోయిన రైతులకు 2వందల కోట్ల రూపాయల ప్రకటించి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.గాలి మోటార్లలో వచ్చి గాలి మోటార్లలో వెళ్తానంటే కుదరదని పంటలు నష్టపోయిన రైతన్నలకు సకాలంలో పరిహారం అందిన చర్యలు తీసుకోవాలని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల బాధలను తీర్చకుంటే రైతులను ఏకం చేసి పెద్దఎత్తున వారి పక్షాన రోడ్ల పైకి వచ్చి ధర్నాలు,నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ప్రజలను ఆదుకోవాలని ప్రశ్నించే నాయకులను అడ్డుకుంటే ప్రభుత్వానికే నష్టమని అని,మమ్మల్ని అడ్డుకోవడం కాకుండా రైతన్నలను సకాలంలో ఆదుకొని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు టిఎన్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గణపయ్య లడ్డూ ఒక లక్ష 50 వేల రూపాయలకు కైవసం చేసుకున్న ముత్యాలు శ్రీను దంపతలు



**నందిగామ, సెప్టంబర్ 04(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చాకలిదాని గుట్ట తండాలో గణపయ్య లడ్డూ వేలం పాటలో ఒక లక్ష 50 వేల రూపాయలకు ముత్యాలు శ్రీను నాయక్ కైవసం చేసుకున్నారు.చకలిదానిగుట్ట తండాలో రెండు లక్షల 15 వేల రూపాయలు పలికిన లడ్డూ ధరకైవసం చేసుకున్న జ్యోతి రాము నాయక్

## వినాయక పండుగ సందర్భంగా నిమగ్న కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సైలు




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ స్వాగత్ నగర్ లో వినాయక చవితి నిమగ్న కార్యక్రమంలో పాల్గొన్న సూరారం పోలీస్ స్టేషన్ ఎస్సై కిషన్, ఎస్సై లీమా, లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలు కాలనీవాసులు సుఖసంతోషాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రెసిడెంట్ సాయిరాజ్, యువరాజ్, ధనుంజయ్, పవన్ కుమార్ గౌడ్, ఈశ్వరయ్య, సుధీర్, యూత్ మెంబర్స్ బన్నీ, పండు, సన్నీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుడి నిమజ్జనం

**- లెనిన్ నగర్ కాలనీ లో లడ్డు వేలంపాట**
**- రూ.41,500 లకు దక్కించుకున్న దేవ్ శ్రీనివాస్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజుల రామారావు డివిజన్ లెనిన్ నగర్ రోడ్ నెంబర్ 4 ఏ బ్లాక్ లో పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన భారీ గణపతి లడ్డు వేలం పాట గురువారం అట్టహాసంగా జరిగింది. పోటాపోటీగా జరిగిన వేలంపాటలో దేవ్ శ్రీనివాస్ చారి రూ. 41500 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నాడు. అనంతరం డప్పు వాయిద్యాలతో, హారతి ఇంటి వరకు కాలనీ ప్రజలందరూ గణపతి పప్పా మోరియా అంటూ వారి ఇంటి వరకు సాగనంపారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పవనపుత్ర అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల యాకుబ్ రెడ్డి, ముతోజు రాజు, తలకొండ సురేష్, కోడే బోయిన దుర్గాప్రసాద్, రాజేష్, కొండయ్య, వినుకొండ శరత్, సొంటి రెడ్డి దామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,



నవీన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, కుల్ల రాజు, ఎండి బలిక్, పవనపుత్ర కమిటీ సభ్యులు కోడబోయిన హర్ష వర్ధన్, అరుణ్, శశివర్ధన్, చంద్రశేఖర్, హేమంత్, ధనుంజయ్, యశ్వంత్, భరత్, రాహుల్, సిద్ధార్థ, ఫణింద్ర, పవన్, చందు, ఆదిత్య, శివకృష్ణ, నితిన్ కృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# నగరంలో 10 వేల సీడ్ గణేష్‌లను పంపిణీ చేసిన కాసాగ్రాండ్

**-నగర వ్యాప్తంగా ప్రచారాన్ని ప్రారంభించిన నటుడు తనికెళ్ల భరణి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) :** గణేష్ చతుర్థి సందర్భంగా హైదరాబాద్‌లో పర్యావరణ అనుకూల పండుగ స్ఫూర్తిని తీసుకువస్తూ, భారత దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకరైన కాసాగ్రాండ్ తన నగరవ్యాప్త 'సీడ్ గణేశ్' ప్రచారాన్ని ప్రముఖ నటుడు, దర్శకుడు, రచయిత తనికెళ్ల భరణి చేతుల మీదుగా ప్రారంభించినట్లు కాసాగ్రాండ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దీప్తకీర్తి చౌదరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా, కంపెనీ నగరంలోని వివిధ హౌసింగ్ కాంప్లెక్స్‌లలో విత్తనాలను కలిగివున్న 10 వేల మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేసిందన్నారు. ఇది హైదరాబాద్ పండుగ ఉత్సాహాన్ని హరిత, పర్యావరణ స్నేహపూర్వక వేడుకగా మార్చిందన్నారు. ఈ ప్రత్యేక విగ్రహాలు భక్తులకు అర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయన్నారు. నిమజ్జనం తర్వాత అవి చెట్లుగా పెరుగుతూ, ప్రతి గణేశ విగ్రహం నగరానికి పచ్చదనం, మరింత స్థిరమైన భవిష్యత్తుకు సంకేతంగా మారుతుందన్నారు. ఫ్లాగ్-ఆఫ్ కార్యక్రమం చొరవకు ఉత్సాహభరితమైన ప్రారంభం ఇచ్చి, నివాసితుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ఆకర్షించి, సానుకూల వాతావరణాన్ని సృష్టించిందన్నారు. సుస్థిరమైన, బాధ్యతాయుతమైన వేడుకలను ప్రోత్సహించడంలో సమిష్టి ప్రయత్నాలు గణనీయమైన మార్పు తీసుకురాగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి స్టాప్ వద్ద, వ్యాన్ పర్యావరణ అనుకూల విగ్రహాలను పంపిణీ చేయడమే కాకుండా, జాగ్రత్తతో కూడిన వేడుకలపై చర్చలను రేకెత్తిస్తూ, కమ్యూనిటీలను సాంస్కృతిక సంప్రదాయాలు, పర్యావరణాన్ని పరిరక్షించే విధానాలను ఆచరించమని ఈ కార్యక్రమం ప్రోత్సహించిందని అన్నారు.

# రైలు ప్రమాదాల నివారణకై విద్యార్థులకు అవగాహన.

**సికింద్రాబాద్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రైల్వే ట్రాక్‌ల వద్ద ట్రాక్ అతిక్రమించడం,రాళ్లు రువ్వడం,మానవ రైడ్ ఓవర్ సంఘటనల ప్రమాదాల గురించి సికింద్రాబాద్ రైల్వే పోలీసులు విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.జేమ్స్ స్ట్రీట్ సమీపంలోని ఆడయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ ఆర్ పి ఎఫ్ సిఐ బిఎస్ సర్స్ వత్,ఎస్ఐ ఎం వెంకటరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు రైలు ప్రమాదాల అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు రైలు ప్రమాదాల నివారణకు,సురక్షితమైన క్రాసింగ్ కోసం ఫుట్ ఓవర్ వంతెనలు,రైల్వే వంతెనలను ఉపయోగించాలని సూచించారు.రైళ్లపై రాళ్లు రువ్వడం వల్ల కలిగే నష్టాలు,తీవ్రమైన పరిణామాల గురించి విద్యార్థులకు తెలియజేసారు.అలాంటి చర్యలు గాయాలు,ప్రాణనష్టానికి కారణమవుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రైలు ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించేందుకు తమ వంతు



సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం విద్యార్థులకు పెన్నులు,చాక్లెట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి,ఉపాధ్యాయులు సుమారు 100మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్

**- వినాయక ఉత్సవాలతో వెళ్లి విరుస్తున్న భక్తి భావం**

**మొయినాబాద్ :సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్, మొయినాబాద్ సీ ఐ జి.పవన్ కుమార్ రెడ్డి, గురువారం సాయంత్రం పూజలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఏసీపీ కిషన్ గౌడ్ మాట్లాడుతూ..గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గ్రామాలలో గణపతి ఉత్సవాలతో భక్తులలో ప్రజలలో చిన్నారులల్లో ఆధ్యాత్మిక భక్తి భావం వెలివిరుస్తుందని చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ అన్నారు, గ్రామంలో ఉన్న ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని కోరారు, గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు, గణేష్ నిమజ్జనం అవచనియ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఏసీపి కిషన్ గౌడ్ అన్నారు, ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఎస్ ఐ,నరసింహ రావు, కిషన్ సింగ్ , రామచందర్ గ్రామం పెద్దలు సంగం రమేష్, దామోదర్ రెడ్డి, డాక్టర్ అల్లం రాముచందర్ గౌడ్, అల్లం



సత్యనారాయణ గౌడ్, తలారి బిక్షపతి, కుమ్మరి రాము, పెండ్యాల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్,కావలి సుభాష్ ముదిరాజ్, ముదిగొండ ప్రభాకర్ యాదవ్,బక్క విజయ్ కుమార్, జెల్లెల్ల శివ యాదవ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## చకలిదానిగుట్ట తండాలో రెండు లక్షల 15 వేల రూపాయలు పలికిన లడ్డూ ధర

### - కైవసం చేసుకున్న జ్యోతి రాము నాయక్



**నందిగామ, సెప్టంబర్ 04(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చకలిదానిగుట్ట తండాలో గణపయ్య లడ్డూ వేలం పాటలో తండాకు చెందిన జ్యోతి రాము నాయక్ రెండు లక్షలు 15 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.

## కాన్పు కోసం వెళ్లి మృతి చెందిన మహిళ



**యాచారం, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కాన్పు కోసం వెళ్ళి బిడ్డ జన్మించిన అనంతరం తల్లి మృతి చెందింది. మహిళా మృతితో కుటుంబంలోనూ అటు గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన దార నిర్మల రెండవ కాన్పు కోసం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి వెళ్ళింది. బుధవారం వైద్యుల నిర్ధారణ మేరకు నిర్మలకు పెద్దాపరేషన్ చేయాలని సూచించడంతో పెద్ద ఆపరేషన్ చేయగా పాప జన్మించింది. గురువారం ఉదయం ఆస్పత్రిలో నిర్మల బాత్రూం తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు జారి పడిపోయింది. దీంతో ఆమెను మెరుగైన ఆరోగ్యం కోసమై గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలోనే నిర్మల మృతి చెందింది. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది నిర్మలను పట్టించుకోకపోవడం వల్లే నిర్మల మృతి చెందిందని బంధువులు గ్రామస్తులు ఆరోపించారు. నిర్మల మృతి విషయమై మరింత పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్



**బషీరాబాద్ సెప్టెంబర్04 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన రాజుగౌడ్ కు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ గురువారం రోజు వారి నివాసం నందు ప్రొసీటింగ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో లబ్ధిదారుడు రాజు గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ అందుకున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యంగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన ఎస్ జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు

### - గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్.

**శామీర్ పేట్, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని జగ్గంగూడ జీనియన్ గ్రామర్ హైస్కూల్లో నిర్వహించిన 69వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. గత మూడు రోజులుగా జగ్గంగూడ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన శామీర్ పేట్ జోనల్ స్థాయి క్రీడా పోటీలైన వాలీబాల్, ఖో -ఖో, కబడ్డీ పోటీలను ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన జట్లకు శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, ఎంఈఓ కమలాకర్, ఎస్సై సోమిరెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు సహకరించిన పిడిలు, పిఇటీలు, ఉపాధ్యాయులు, జీనియస్ గ్రామర్ స్కూల్ పాఠశాల యజమాన్యానికి గుర్రం సత్తిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వెల్లడించారు. నేను చదువుకునే రోజుల్లో ఓ లక్ష్యం ఏర్పాటు చేసుకుని పోలీస్ ఆఫీసర్ ఉద్యోగం సాదించానని చెప్పారు. ఉన్నతమైన స్థానంలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు గోపాల్, నాగలక్ష్మి, జ్యోతి, మదన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**- గెలుపొందిన విజేతలు**

వాలీబాల్ క్రీడా పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో విజేత టెక్నో స్కూల్ ప్రథమ స్థానం . ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ తుర్కపల్లి నిలిచారు. వాలీబాల్ అందర్- 17 బాలికల విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ తుర్కపల్లి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో విజేత టెక్నో స్కూల్ నిలిచారు. వాలీబాల్ అండర్- 14 బాలుర విభాగంలో సరస్వతి విద్యానికేతన్ ప్రథమ స్థానంలో నిలువగా, ఎంజెపిటీ శామీర్ పేట్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల



విభాగంలో విజేత టెక్నో స్కూల్ ప్రథమ స్థానం, జడ్.పి.హెచ్.ఎస్ తుర్కపల్లి ద్వితీయ స్థానం, ఖో - ఖో లో అండర్- 17 బాలుర విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ అలియాబాద్ నిలిచింది. బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో విజేత టెక్నో స్కూల్ నిలిచింది. అండర్- 14 బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రథమ స్థానంలో నిలువగా, ఎం జె పి శామీర్ పేట్ ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, జీనియస్ గ్రామర్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. కబడ్డీ క్రీడాపోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ తూంకుంట ప్రథమ స్థానం, జడ్.పి.హెచ్.ఎస్ దేవరయాంజాల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్-17 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎన్ తూంకుంట ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో శాంతినికేతన్ విద్యాలయ నిలిచింది. అండర్ 14 బాలుర విభాగంలో జీనియస్ గ్రామర్ స్కూల్ ప్రథమ స్థానం, శ్రీ టి.చైతన్య హైస్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో జైన్ హెరిటేజ్ ప్రథమ స్థానం, విజేత టెక్నో స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఓవర్ ఆల్ చాంపియన్ గా జడ్పి హెచ్ఎస్ తూంకుంట పాఠశాల నిలిచింది. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలి

### - బాలాపూర్ గణేశుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన
### - తెలంగాణ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
### - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగ రెడ్డి







**మహేశ్వరం, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని తెలంగాణ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పేరు ప్రఖ్యాతలు గాంచిన బాలాపూర్ గణనాథుడి వద్ద తెలంగాణ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగ రెడ్డి దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాపూర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ కు ఘనంగా సన్మానం చేశారు.ఈ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అంతా మంచి జరగాలని ప్రజల కోరిన కోరికలు నెరవేర్చాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమర్జనం కార్యక్రమాలు కూడా అంతా ప్రశాంతంగా జరగాలని గణనాథుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి,ఏ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

### మండలంలో అధిక ధర పలికిన హాజీపూర్ అంబేద్కర్ వినాయక ఉత్సవ కమిటీ లడ్డు ధర 75,600

**యాలాల్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** యలల మండల పరిధిలోని హాజీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా లడ్డు కలశం పండ్లు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుని దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు మాజీ సర్పంచ్ ఒంగో నీశ్రీనివాస్ లడ్డు అరజ్ కార్యక్రమం పాల్గొని 75,600 కునుగోలు చేయడం జరిగింది యాలల మండల పరిధిలో అత్యధిక ధర పలికిన లడ్డు హాజీపూర్ గ్రామంలో చెప్పవచ్చు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఒంగోని బాయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయుషు ఆరోగ్యాలతో ఉండాలని వినాయకుని ఆశీస్సులతో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపి గ్రామంలో యువకులంతా ఉద్యోగంలో చేరి పాడి పంటలను ఆశీర్వదించాలని వినాయకుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు అదే విధంగా 9వ రోజు నిమర్జనం సందర్భంగా గ్రామంలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి వినాయక నిమర్జనం శుభాకాంక్షలు తెలిపారు



## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి :వేముల పెంటయ్య గుప్తా



**పరిగి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (ఇందిరమ్మ) ఇల్లు ఇవ్వాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా అన్నారు. పరిగి మండలంలోని రాపోల్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కురువ శేఖర్ ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో స్థానిక బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అనేక రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం కింద ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులకు కాకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వటం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలుగా ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తల కోసమే ఇందిరమ్మ ఇల్లు అనే పరిస్థితిని గ్రామాల్లో తీసుకొని వచ్చారని దుయ్యబట్టారు. ఇటీవల వర్షాల కారణంగా అనేక మంది పేదల ఇల్లు కూలిపోయిన స్థానిక ఎమ్మెల్యే కనీసం వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు వచ్చేటటువంటి డబ్బులలో సింహభాగం కేంద్ర ప్రభుత్వమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద అందిస్తున్నప్పటికీ, నరేంద్రమోదీ కి ఎక్కడ పేరు రాకుండా ఇందిరమ్మ ఇల్లుగా పథకాన్ని మార్చారని, దాన్ని కూడా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వటం విడ్డూరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన పేదలందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా 19 మంది ఎంపిక

### -ఈనెల 6న ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభ
### -వివరాలు వెల్లడించిన మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్



**తాండూర్ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి :-** భారత ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని తాండూర్ మండలంలో గల వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసామని చెప్పారు. ఇట్టి ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 6న శనివారం రోజు పట్టణ శివారులోని వినాయక కన్వెన్షన్ లో ఉపాధ్యాయులకు సన్మానంతో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేస్తామని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో ఎల్.రమేష్, మనోహర్,శశిరేఖ,జగదేశ్వరి,విద్యా రాణి,నవనీత,నవనీత, శ్వేతా రాణి,స్వరూప,శశివర్ణ, నారాయణమ్మ,అస్మా సుల్తానా,ప్రభులింగం గౌడ్, యం.బాల్‌రా జ్,భాను ప్రకాష్,నరేష్ కుమార్‌రమేష్,అబ్దుల్ రెహమాన్, ఆర్ జగన్నాథం లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించినట్లు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులతో పాటు సహ ఉపాధ్యాయు లందరూ కూడా ఈనెల 6న జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక నిమర్జనం

### -యలల మండల పరిధిల వినాయక లడ్డు ధర రెండో స్థానం బెన్నూర్

**యాలాల్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** భక్తిశ్రద్ధలతో వినాయక నిమర్జనం కార్యక్రమం యాలాల మండల పరిధిలోని బెన్నూర్ గ్రామపంచాయతీలోని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలునిర్వహించారు ఈ సందర్భంగా తొమ్మిదో రోజు నిమర్జనం ప్రత్యేక కార్యక్రమంలో చేపట్టారు పూజ కార్యక్రమంలో జంటుపల్లి రామస్వామి దేవస్థానం అర్చకులు ఆదిరావు పంతులు పాల్గొన్నారు కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు ఇందులో మాజీ ఎంపీటీసీ శరణభూపాల్ వినాయకుని దగ్గర లడ్డును కొనుగోలు చేయడం జరిగింది ఈ లడ్డు ధర 66వేల పలికింది మండల పరిధిలోని రెండో స్థానంలో బెన్నూరు వినాయక ఉత్సవ కమిటీకి దక్కినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా భజన పాటల కార్యక్రమంతో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన చేపట్టారు కార్యక్రమంలో యాలాల మండలం కాంగ్రెస్ బెన్నూర్ యువ నాయకుడువికాస్ జోషి గ్రామస్తులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు



## ఘనంగా మండల కేంద్రంలో వినాయకుని నిమజ్జనం

కుల్కచర్ల మండలం (ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 4 కుల్కచర్ల మండల కేంద్రంలో బండవెల్కిచర్ల గ్రామ పరిధిలో శివాజీ కాలనీలో గణేష్ ఉత్సవాలు ఎంతో ఆధ్యా త్మికంతతో కూడుకొని జరుగుతాయి గణేష్ ప్రతిష్టాపనలో భాగంగా తొమ్మిదో రోజున స్వామివారిని ఘనంగా ఊరేగింపున నిమజ్జనం జరిగింది ఇట్టి కార్యక్ర మంలో మడుగు అంజి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు తొమ్మిది రోజులు ఘ నంగా జరిగాయి పిల్లలు పెద్దలు కాలనీ వాసులు గ్రామ ప్రజలు నిమజ్జనం ఉత్సవ ానికి హాజరై పెద్ద ఎత్తున నిమర్జనఉత్సవంలో పాల్గొన్ననీ విజయవంతం చేశారు



## ఉత్తమ ఉపాధ్యా యులను అభినందించిన పి ఆర్ టి యు

### -శుభాకాంక్షలు చెప్పిన సంఘం ప్రతినిధులు జొన్నల వినోద్ కుమార్, పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి





**తాండూర్ సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి:-** 2025, 26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన సహ ఉపాధ్యాయులందరికీ కూడా పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పిఆర్టియు తాండూరు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరంలో విద్యాశాఖ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరం కూడా భారత ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు తాండూర్ మండలంలోని వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ అవార్డులకు ఎంపికైన సహ ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి ద్వితీయ వర్ధంతి

### - నివాళులు అర్పించిన వారి కుటుంబ సభ్యులు



**పరిగి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :** మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి తనయులు మాజీ కొప్పుల మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి తోపాటు వారి కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర నాయకులు, నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు మహేష్ రెడ్డి నివాసానికి చేరుకొని మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి :- గాదె మహిపాల్ ముదిరాజ్..



**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో ఈరోజు గురువారం వినాయక నిమజ్జనం సందర్భంగా కులకచర్ల మండల కేంద్రంలోని ప్యాట గడ్డ లో మైత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి పూజలో పాల్గొని ఆ ఘననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆ విగ్నేశ్వరుని ప్రార్థించడం జరిగింది... ఈ పూజ కార్యక్రమంలో మైత్రి యువజన సంఘం సభ్యులు గుడాల రమేష్ గాదె వెంకటేష్ బురుకొండ రాము మణికంఠ తదితరులు పాల్గొన్నారు..

# కోడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తాండూరుకు విస్తరించాలి

**-ముఖ్యమంత్రికి తొలి సారిగా లేఖ రాసిన బిజెపి నాయకుడు**
**అత్యంత వెనుకబడిన జిల్లాను సీఎం అగ్రగామిగా నిలపాలి**
**కోట్‌పల్లి,కాగ్నా,శివసాగర్ ప్రాజెక్టులను అభివృద్ధి పరచాలి**
**తన లేఖను మీడియాకు విడుదల చేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు యు.రమేష్ కుమార్**



**తాండూరు సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:-** సాగునీటి ప్రాజెక్టులతో వికారాబాద్ జిల్లాకు సాగు నీటి ప్రాజెక్టులను విస్తారింప చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్ కుమార్ ముఖ్యమంత్రికి రాసిన లేఖ ద్వారా ఆయన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగునీటి ప్రాజెక్టు వనరులను వికారాబాద్ జిల్లాకు విస్తరించుటలో భాగంగా కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తాండూరుకు విస్తరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ కుమార్ ముఖ్యమంత్రికి రాసిన లేఖను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రైతుల పక్షాన నిలుస్తూ రైతు బిడ్డగా ముఖ్యమంత్రి జిల్లాగా ఉన్న వికారాబాద్ జిల్లాకుసాగునీటి ప్రాజెక్టుల విస్తరణలో భాగంగా కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తాండూరు నియోజకవర్గానికి విస్తారింప చేయాలని ఆయన లేఖలో రాసినట్లు చెప్పారు. ఓ విద్యావేత్తగా సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధికి సహకరించే విధంగా తన తొలి ఏకాస్త్రాన్ని విడుదల చేశానని చెప్పారు. వికారాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ చేవేళ్ల ప్రాణహిత ప్రాజెక్టును తమ్మిడిహట్టి దగ్గర నిర్మించి చేవేళ్ళ నుంచి వికారాబాద్ జిల్లా కేంద్రం వరకు నీళ్లు రప్పిస్తామని హామీ ఇవ్వడం ను స్వాగతిస్తున్నానని చెప్పారు. అలాగే జిల్లాలో సాగునీటి వనరుల విస్తరణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . జిల్లాలో 9200 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయకట్టు ఉన్న మద్య తరహా ప్రాజెక్టు అయినా కోట్ పల్లి ప్రాజెక్టు వలెనే మరి కొన్ని ప్రాజెక్టులను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా సర్పన్ పల్లి, లక్నాపూర్, జుంటుపల్లి, అల్లాపూర్ వంటి చిన్న తరహా ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆయన లేఖ ద్వారా ముఖ్యమంత్రిని కోరారు. వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న వికారాబాద్ ప్రాంతాన్ని సాగునీరు అందించే విధంగా కొడంగల్ సాగునీటి ఎత్తిపోత ఎత్తిపోతల పథకం ఓ చరిత్రమైన ఘటంగా ఉంటుందన్నారు.అదనపు వనరులు ఎలా సమకూర్చాలనే దానిపై ఉన్నత స్థాయి అధికారులతో సమగ్ర నివేధిక రూపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లాలో ప్రవహిస్తున్న మూసీ నదికి ఎలాంటి చెక్ డ్యామ్ లు నిర్మించా లేకపోయారని గుర్తు చేశారు. మూసీ నది ఎగువభాగంలో ఉన్న రైతులకు లబ్దిచేకూరే విధంగా ప్రభుత్వం రూపకల్పన చేయాలని కోరారు. జిల్లాలోని ధారూర్, తాండూరు, యాలాల, బషీరాబాద్ మండలాల మీదుగా ప్రవహిస్తున్న కాగ్నానది జలాలు ప్రతియేటా సుమారు 14టీఎంసీల వరకు కర్ణాటక రాష్ట్రానికి తరలి పోతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. కాగ్నానదిపై 6 టీఎంసీల రిజార్వాయుర్ నిర్మిస్తే స్థానిక రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కోడంగల్ నియోజకవర్గానికి తీసుకు వస్తున్న ఎత్తిపోతల పథకాన్ని వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తరించడం మంచి నిర్ణయమే అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కోడంగల్ నియోజకవర్గంతో పాటు తాండూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలతో పాటు అన్ని ప్రాంతాలకు ఉపయోగపడే నిర్ణయాన్ని తీసుకోవాలన్నారు . అదేవిధంగా గత ప్రభుత్వం చేతులేత్తేసిన పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులో భాగంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ ను పూర్తి చేయాలని లేఖ ద్వారా ముఖ్యమంత్రిని కోరారు. అలాగే పరిగి ప్రాంతానికి పూర్తి స్థాయిలో సాగు నీళ్లు అందించాలని కోరారు. ఎన్నో ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న యాలాల శివసాగర్ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు మద్దతు ఇవ్వడం ఎంతో అవసరం అన్నారు. తన తొలి లేఖను ప్రాజెక్టుల నిర్మాణం పైన విడుదల చేశానని గుర్తు చేశారు. ఇకముందు కూడా మరికొన్ని లేఖాస్త్రాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# ఎంఐఎం పార్టీపై విమర్శలు చేస్తే సహించేది లేదు :

**- ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్టి. గుల్షన్**

**కొడంగల్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్:** ఎంఐఎం పార్టీపై విమర్శలు చేస్తే సహించేది లేదని ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు,గురువారం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కొడంగల్ లో షాదీఖానా భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు ఎంఐఎం పార్టీపై చౌకబారు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు, ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న షాదీఖానా నిర్మాణం కోసం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలతో ప్రభుత్వాల పై వత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు, ఇటీవలే నూతన షాదీఖానా నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50 కోటు మంజూరు చేసిందన్నారు, ఎంఐఎం పోరాటంతోనే షాదీఖానా నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో జీర్ణించుకోలేక తమతోనే సాధ్యం అవుతుందని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నాం ు, ఎ ప్పుడైనా షాదీఖానా గురించి మాట్లాడారా అనేది ఆత్మవిమర్శ చేసుకోవాల న్నారు, కొడంగల్ లో ముస్లిం, మైనారిటీలకు ఎంఐఎం పార్టీ అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు, మీరు ఎప్పుడైనా ముస్లింల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు, కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడమే తప్ప అంతకు మించి ఏం చేయలేరన్నారు, కార్గిల్ కాలనీలో గత కొన్ని సంవత్సరాల క్రితం తాగునీటి సమస్య పరిష్కారానికి షాదీఖానా ఆవరణలో బోరును ఎవరు మంజూరు చేశారో తెలుసుకోవాలన్నారు, ముస్లింల గురించి ఏనాడు పట్టించు కోకుండా ఇప్పుడు షాదీఖానా భూమి పూజలో ఫోటోలకు ఫోజులు ఇస్తూ మాట్లాడటం తగదన్నారు, ముస్లిం మైనారిటీల గురించి పట్టించుకోకుండా స్వలాభం కోసం పాకులాడే మీరు ఎంఐఎం గురించి విమర్శ లు చేస్తే ఊరుకునేది లేదన్నారు, ఎంఐఎం పార్టీ ఎలవేళాల ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు, వాస్తవాలు గ్రహించి మాట్లాడితే బాగు టుందన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో మోమిన్ కాలన్ గ్రామాన్ని బీసీ రిజర్వేషన్ కల్పించాలి

**- బీజేపీ నాయకులు వడ్ల వెంకటేశం చారి**

**ధారూర్ సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఇప్పటివరకు ఒక్క పథకం పూర్తి స్థాయిలో అమలు కాలేదని మోమిన్ కలాన్ బీజేపీ నాయకులు వడ్ల వెంకటేశం చారి,అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని మహిళలకు 2500,ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు తులం బంగారం ఇప్పటి వరకు పథకాలు సరిగా అమలు చేయని కాంగ్రెస్ అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలకు ఇచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజల్ని ఎం ముఖం పెట్టుకొని జనరల్ బాడీ ఎలక్షన్ లో ఓటు వేయాలి అడిగితే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని ఇచ్చిన హామీలు ఏమి చేయలేదు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దు అని అన్నార. రైతులకు యూరియా కూడా ఇవ్వలేదు.రేపు జరగబోయే జనరల్ బాడీ ఎలక్షన్లో ప్రజలు అందరు గుర్తుపెట్టుకొవాలని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పవలసిందిగా ప్రజలను గుర్తుపెట్టుకొని ఓట్లు వేయాలని గ్రామ అభివృద్ధికి పని చేసే నాయకున్ని ప్రజలు గెలిపించుకోవా లనిముఖ్యంగా కొత్తవారికి అవకాశం మీరు వేసే ఓటు పైనే గెలుపు ఓటమి ఉంటుందని సరియైన నాయకున్ని గుర్తించి ఓటు వేసి గెలిపించుకోవాల్సిం దిగా ప్రజల కోసం పనిచేసే నాయకుని గెలిపించుకోవాలి మనం అడగడానికి అవకాశం ఉండే విధంగా ఎన్నుకోవడం మంచిదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను అమలు చేయాలనీ అదేవిధంగా మా సొంత గ్రామం మోమిన్ కలాన్ గ్రామానికి ఇప్పటి వరకు సర్పంచ్ ఎన్నికలకు బిసి కాలేదు.తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ తీసుకొని బీసీ యువ నాయకులకు బీసీ మా గ్రామానికి కల్పించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కొడంగల్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్ :** : కోడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ప్లే హైస్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు, ప్రిన్సిపాల్ డి వి నరేష్ రాజు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి వి. నరేష్ రాజు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శమని, విద్యార్థులకు ప్రేరణ, స్పూర్తిని కలిగించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శ గురువులు ఏవిధంగా ఉండాలో స్పూర్తినిచ్చిన గొప్ప మానవతా మూర్తి రాధాకృష్ణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పౌండర్ వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇండస్ వ్యాలీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**కోడంగల్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్:** ఇండస్ వ్యాలీ పాఠశాలలో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న భారతదేశపు రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారన్నారు, ఉపాధ్యాయుల గొప్పతనం అనేది జ్ఞానాన్ని పంచడం, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం, దేశ భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర ఉంటుందన్నారు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రేరణనిచ్చి, వారిలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించేలా చేసి, వివిధ వృత్తులలో విజయం సాధించడానికి మార్గనిర్దేశం చేయాలన్నారు, ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజానికి ఎలా సేవ చేయాలో నేర్పించాలన్నారు.

## మో మిన్ పేట్ మండలం లో ఘనంగా వినాయకుడి నిమజ్జనం





**మోమిన్ పేట్ సెప్టెంబర్4 (ప్రజా జ్యోతి )** మో మిన్ పేట్ మండలం లో ఘనంగా వినాయకుడి నిమజ్జనం నిర్వహించారు మండల కేంద్రం తోపాటు చక్రం పల్లి చీమలదరి తదితర గ్రామాలలో వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్ళి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు చక్రం పల్లి లోని ముదిరాజ్ సంఘం లడ్డును వేలంపాటలో డాక్టర్ విష్ణు,చెన్నయ్య ,వెంకట్ , మహేష్ దక్కించుకున్నారు

## ఘనంగా రాజ్ పుత్ మహిళా సంఘం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం :



**కొడంగల్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలం అప్పయి పల్లి గ్రామ రాజ్ పుత్ మహిళ సంఘ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళ రాజ్ పుత్ సంఘం జిల్లా అధ్యక్షురాలు అనిత ఠాకూర్ ఆధ్వర్యం లో అప్పాయి పల్లి గ్రామం లో రాజ్ పుత్ సంఘ మహిళా అధ్యక్షురాలుగా మోతి ఠాగూర్ ప్రధాన కార్యదర్శిగా జాను ఠాగూర్ గౌరవ అధ్యక్షురాలుగా గోరి ఠాగూర్ కోశాధికారిగా రుక్మిణి ఠాగూర్ లా చేత జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు శ్యామ గోకుల్ సింగ్ ఠాకూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేఖ ఠాకూర్ సుశీలమ్మ, గీత , తుల్జా తదితరులు మహిళలు పాల్గొన్నారు.